భోగి పండుగ భోజనాలు చేసి అరుగుల మీద కూర్చొని నానాటికి కళ తగ్గిపోతున్న పండగల గురించి మాట్లాడు కుంటున్న అక్షరజ్ఞానం లేని 'తూనా బొడ్డు' గ్రామప్రజల్ని ఆకర్షించింది ఏవిటయ్యా అంటే కొమ్మదాసరి వాడి టోపి పెట్టుకొని బొమ్మల చొక్కాని టక్ చేసి హవాయ్ స్లిప్పర్స్ వేసుకొని ఆకుపచ్చ కళ్ళద్దాలు పెట్టుకొని భుజాన్న బేగ్ తగిలించుకొని వస్తున్న లకిచికి.

లకిచికి తిన్నగా వెళ్ళి గ్రామం మధ్యలో వేపచెట్టు క్రింద ఉన్న అరుగు మీద కూర్చున్నాడు. అప్పటికే కొందరు పిల్లలు, పెద్దలు లకిచికి కూడా ఆ వేప చెట్టు దగ్గరకు వచ్చేశారు.

''ఎవరు బాబు నువ్వు?'' అన్నాడొక ముసలాయన లకిచికిని.

నాపేరు, లకిచికి, నేను సినిమా వాళ్ళని ఫోటోలు తీస్తుంటాను. విమానాల్లోను, రాకెట్లలోను, తిరిగి తిరిగి చిరాకొచ్చింది. సంక్రాంతి పండుగకు పల్లెలు ఇంకాస్త అందంగా ఉంటాయి కదా! ఆ పల్లె సౌందర్యాన్ని ఫోటోలు తీసుకున్నట్టు ఉంటుంది అని సరదాగా చూడ్డానికొచ్చాను'' అన్నాడు.

''నీ పేరులాగే నువ్వు కూడా అదోలా ఉన్నావబ్బాయ్. సినిమా వాళ్ళంటే అర్థం కాకుండా అదోలా ఉంటారు కాబోలు! అబ్బాయ్ ఇమానాల్లోను రాకెట్లలోను ఏ ఊర్లు ఎలతారు బాబూ సినిమాలు తియ్యడానికి'' అన్నాడొకడు.

''ఏ ఊర్లు అంటే ఏం చెప్పను బోలెడు ఊర్లు వెళతాం. ట్రాపికల్ స్టామ్, బర్ముడా ట్రయాంగిల్, వాల్కెనో, ఇలా బోళ్ళు పేర్లు ఉన్నాయి?!'' అన్నాడు లకిచికి.

''అయ్యేం ఊర్లోగాని నేరు తిరగడం లేదు ఆ పేర్లు అందామంటే?'' అందొకవ్వ.

''అవును పేర్లు లాగే ఆ వూర్లు కూడా చాలా వింతగా ఉంటాయ్. ఆ వూర్లోనే ఈ కెమెరా కొన్నాను. ట్రిక్ ఫోటోలు ఎంతో బాగా వస్తాయి. కాని వాటితో కొందరు తీయించుకొంటె మరి కొందరు కోళ్ళు, బాతులు పక్కన పెట్టుకొని ఫోటోలు తీయించుకున్నారు. ఆ సాయంకాలానికల్లా తూ.నా.బొడ్డు గ్రామ వాసులను ఫోటోలు తీసేసి నెగిటివ్‌లతో సహా



# ఇస్పెసల్ పుటోలు

వచ్చిన చిక్కల్లా నేను మిమ్మల్ని తీసిన ఫోటో ఇప్పుడు ఇచ్చాననుకోండి సాయంకాలం చూడాలి. సాయంకాలం ఇచ్చాననుకోండి. మర్నాడు పొద్దున్న చూడాలి. అలా చెయ్యకుండా నేను ఇచ్చిన వెంటనే చూచేశారంటే మీ బొమ్మ బదులు ఖాళీ ఫోటో ఉంటుంది'' అని తన జేబులోంచి ఎక్స్‌పోజ్ అయిన రీలు లోంచి తీసి కడిగిన ఫోటో ఒకటి చూపించాడు.

ఫోటోల గురించి వినడమేగాని ఎప్పుడూ ఫోటో తీయించుకోని ''తూనా బొడ్డు'' గ్రామవాసులంతా ఎంతో ఇంట్రెస్ట్‌తో ఫోటోలు తీయించుకున్నారు. వారితో పాటు వారి పెంపుడు జంతువులు, బర్రెలు, ఆవులు, దూడలు, ఎద్దులు, కుక్కలు, పిల్లులు, మేకలు లాంటి ఎవరి ఫోటోలు వాళ్ళకు ఇచ్చేసి బేగ్‌భుజాన తగిలించుకొని వెళ్ళిపోయాడు లకిచికి.

ఆ మర్నాడు పెద్ద పండుగ అవ్వడం వల్ల ఆ పండుగకు సంబంధించిన హడావిడిలో ఉండిపోయి హడావిడి తగ్గిన తర్వాత ఒక్కొక్కళ్ళు తమ తమ ఫోటోలు తీసి చూడ్డం మొదలుపెట్టారు. అంతే ఆ గ్రామంలో ఒకరి తర్వాత ఒకరు కెవ్వ్, కెవ్వ్, కెవ్వ్ అంటూ అరుస్తూనే ఉన్నారు. అందరు అరుపులు అయిన తర్వాత చూస్తే ఏముంది. అమ్మాయిలకి వెనక ఉండాల్సిన రెండు జడలు, రెండు కనుబొమల పక్కగా వచ్చి ఉన్నాయి. ఒక జడ వేసుకున్న ఆడవాళ్ళకయితే ఆ జడ గడ్డం మీద నుండి వేళ్ళాడుతుంది. మగాళ్ళకు మీసాలు కనుబొమలు లేకుండా గుర్తుపట్టడానికి లేకుండా భయంకరంగా కొందరున్నారు. జంతువులను పక్కన పెట్టుకొని తీయించుకున్న వారికి వీళ్ళ జుట్టు జంతువులకి జంతువుల కొమ్ములు వీళ్ళ గుండు మీద వచ్చేశాయి. కొందరికీ వీళ్ళ చెవుల పక్కగా కుక్క చెవులు, మేక చెవులు వేళ్ళాడుతున్నాయి. వీళ్ళ చెవులు, కుక్కలకి, మేకలకి వచ్చేసి ఉన్నాయి. మరికొందరికి కుక్క, మేక, తలలు వాళ్ళకి, వాళ్ళ తలలు కుక్క, మేకలకు పెట్టి ఉన్నాయి. ఆ ఫోటోలు చూసి నవ్వాలో ఏడ్వాలో తూనాబొడ్డు గ్రామవాసులకు అర్థం కాలేదు.

''వాడు మొదటనే చెప్పాడు కదరా! ఇయ్యి ఇస్ పెసలు పుటోలని అయ్యి ఇట్టానే ఉంటయ్యి కాబోసు'' అన్నాడు గ్రామ పెద్ద ముసలయ్య.


**–ఉజ్జిన కనకదుర్గ**

(తాడేపల్లిగూడెం)★


48వ పేజీ తరువాయి

చతుర్వేదిని చూడగానే గుర్తుపట్టాడు నాగాభరణ్.

రాంసేవక్ వంక చూస్తూ అడిగాడు ''మీ గూడానికి ఈయన దొర అయ్యాడా?''

నాగాభరణ్‌కి తిలకం దిద్దుతూ అన్నాడు రాంసేవక్ ''అవును. నువ్వు చెప్పినట్లే జరిగింది''

తను చూపించిన మనిషే వాళ్ల గూడానికి రాజుగా నిర్ణయం కావడం అతనికీ ఆశ్చర్యంగానే వుంది.

తను అనుకున్నది అనుకున్నట్లుగానే జరిగిపోయేటట్లయితే...

ఈ కుటీరంలోకి బయటకి వెళ్లిపోవాలని ఎన్నోసార్లు అనుకున్నాడు!

అయినా బయటపడడం సాధ్యం కావడం లేదు. ఎందుకు?

నాగాభరణ్ దిగులుగా వెళ్లి శేషతల్పం మీద కూర్చున్నాడు.

అతనెందుకలా చేశాడో రాంసేవక్‌కి అర్థమైంది.

దగ్గరికి వెళ్లి చెయ్యి పట్టుకుని లేపబోయాడు.

ఆ చేతిని వదుల్చుకున్నాడు నాగాభరణ్.

**–జంతర్ మంతర్**

**వచ్చేవారం**



ముగ్గు: టి. అనసూయాదేవి (ద్రాక్షారామం, తూ.గో.జి.)